GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్
సంపుటి : 6 | సంచిక : 322 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బసోమవారం 15-07-2024 | పేజీలు : 3

## ప్రజా భవన్‌లో బోనాల సంబురాలు

### పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి



**టీ మీడియా జులై 14 ,హైదరాబాద్:** ఆషాఢ మాసం సందర్భంగా ప్రజాభవన్‌లోని నల్లపోచమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిసున్నారు. అయితే.. ఈ ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి సీఎం, డిప్యూటీ సీఎం బోనం సమర్పించుకున్నారు. అనంతరం ప్రజా భవన్ నుంచి.. అబ్దుల్లాపూర్ మెట్‌కు సీఎం రేవంత్ బయలుదేరి వెళ్లారు.

## నిన్న అయోధ్య, నేడు బద్రీనాథ్..

# పుణ్యక్షేత్రాల్లో కమలదళం పరాజయం

### భారతీయ జనతా పార్టీకి ఘోర పరాభవం - ప్రత్యర్థి కూటమికి ఏకంగా 10 స్థానాలు



**టి మీడియా జులై14, ఢిల్లీ :**
లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలో 40కి పైగా స్థానాల్లో ఓడిపోవడం కంటే.. 'అయోధ్య'లో ఓటమి భారతీయ జనతా పార్టీకి ఘోర పరాభవంగా మారింది. చావు తప్పి కన్ను లొట్టబోయిన పరిస్థితుల్లో 240 స్థానాలు సాధించి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ.. ఆ తర్వాత కొన్నాళ్లకే జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కమలనాథులకు చావుదెబ్బ తగిలింది. మొత్తం 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కమలదళం గెలుచుకున్న కేవలం 2 మాత్రమే. వారి ప్రత్యర్థి కూటమి ఏకంగా 10 స్థానాలు గెలుచుకోగా, 1 సీటు స్వతంత్ర అభ్యర్థి పరమైంది. ఇంత ఘోర పరాజయంలో కాషాయ పార్టీని కలవరపెట్టే అంశం 'బద్రీనాథ్' నియోజకవర్గ ఓటమి. లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసిన బీజేపీ, కొద్ది వారాల వ్యవధిలో జరిగిన అసెంబ్లీ ఉపఎన్నికల్లో ఓటమి పాలవడం ఆ పార్టీ పెద్దలకు మింగుడుపడడం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో తమ ప్రచారానికి ఉత్ప్రేరకంగా మారి అఖండ విజయాన్ని అందిస్తుందన్న ఉద్దేశంతో హడావుడిగా 'అయోధ్య' రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించినప్పటికీ.. ఆ మందిరం ఉన్న రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ప్రతికూల ఫలితాలే ఎదురయ్యాయి. రాముడితోనే రాజకీయం చేసిన పార్టీకి అయోధ్యతో పాటు ఆ రాముడికి అనుబంధంగా ఉన్న సీతాపూర్, బస్తీ, చిత్రకూట్, ప్రయాగ్‌రాజ్, సుల్తాన్‌పూర్, నాసిక్, కొప్పల్, రామ్‌టెక్, రామేశ్వరం.. ఇలా అన్ని చోట్లా ఓటమి పాలైంది. ఇప్పుడు తాజాగా ఆ జాబితాలో 'బద్రీనాథ్' కూడా చేరింది.

**తమది కాని సీటే.. అయినా సరే..!**

తాజాగా 7 రాష్ట్రాల్లో జరిగిన 13 అసెంబ్లీ నియోజకవర్గాల ఉపఎన్నికల్లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలో 2 నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో బద్రీనాథ్ ఒకటి కాగా, మంగళౌర్ రెండోది. బద్రీనాథ్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజేంద్ర సింగ్ భండారీ బీజేపీలో చేరారు. ఇతర పార్టీల్లో గెలిపొందిన ఎవరైనా సరే.. కమలదళంలో చేరాలంటే రాజీనామా చేసి రావాలి.. లేదంటే రాజ్యాంగబద్ధంగా శాసనసభాపక్షాన్ని విలీనమైనా చేయాలి. ఆ పార్టీ దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సూత్రాన్ని అమలు చేస్తోంది. ఈ క్రమంలో రాజేంద్ర సింగ్ భండారీ రాజీనామా చేయడంతో ఈ స్థానంలో ఉప ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉప ఎన్నికల్లో రాజీనామా చేసి వచ్చి తమ పార్టీలో చేరిన భండారీకే బీజేపీ టికెట్ ఇచ్చింది. అయినా సరే ఆయన ఓటమిపాలయ్యారు. అంటే ఇక్కడి జనం పార్టీ ఫిరాయింపును స్వాగతించలేదని అర్థం చేసుకోవచ్చు. ఓసారి 2022 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చి చూస్తే.. బద్రీనాథ్ నియోజకవర్గంలో బీజేపీ తరఫున పోటీ చేసిన మహేంద్ర భట్ 30,595 ఓట్లు సాధించగా, కాంగ్రెస్ టిక్కెట్‌పై భండారీకి 32,661 ఓట్లు వచ్చాయి. అలా 2 వేల ఓట్ల స్వల్ప మెజారిటీతో భండారీ గెలుపొందారు. భండారీ కాంగ్రెస్‌ను వీడి బీజేపీ తరఫున ఉప ఎన్నికల్లో పోటీ చేయగా, కాంగ్రెస్ లఖోత్ సింగ్ బుటోలాను రంగంలోకి దించింది. ఉప ఎన్నికల ఫలితాల్లో భండారీకి 22,937 ఓట్లు రాగా, బుటోలాకు 28,161 ఓట్లు వచ్చాయి. అంటే 5,224 ఓట్ల తేడాతో కాంగ్రెస్ ఇక్కడ గెలుపొందింది. ఉపఎన్నికల్లో సాధారణంగా తక్కువ ఓటింగ్ నమోదవుతుంది. అలా తగ్గిన పోలింగ్ శాతంతో కలుపుకుంటే మొత్తంగా బీజేపీకి ఓట్లు 7,658 తగ్గగా, కాంగ్రెస్ ఓట్లు 4,500 మేర తగ్గాయి. కానీ రెండు పార్టీల మధ్య గెలుపోటముల వ్యత్యాసం పెరిగింది. కాంగ్రెస్ పార్టీయే విజేతగా నిలిచింది.మరోవైపు మంగళౌర్ నుంచి బహుజన్ సమాజ్ పార్టీతరఫున ఎమ్మెల్యేగా ఉన్న సరావత్ కరీం అన్సారీ చనిపోవడంతో ఆ నియోజకవర్గంలో ఉపఎన్నికలు జరిగాయి. ఈసారి ఆ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అంటే ఈ రెండు నియోజకవర్గాల్లో ఏ ఒక్కటీ గతంలో బీజేపీ గెలిచిన సీటు కాదు. వాటికి జరిగిన ఉపఎన్నికల్లోనూ అదే సీన్ రిపీట్ అయింది. సాధారణంగా ఉపఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ప్రజలు అటువైపు మొగ్గుచూపుతారు. తద్వారా ప్రభుత్వం నుంచి ప్రయోజనం అందుకోవచ్చని భావిస్తారు. కానీ అందుకు భిన్నంగా ప్రతికూల తీర్పు రావడమే ఇప్పుడు చర్చనీయాంశమైంది. అందులోనూ 'చార్‌ధామ్'గా పేరొందిన 4 హిమాలయ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన 'బద్రీనాథ్'లో గెలవలేకపోవడం యావద్దేశం దృష్టిని ఆకట్టుకుంది.

**'దళ్ బదల్' నేర్పిన గుణపాఠాలు!**

ఇతర పార్టీల్లో గెలిచినవారిని తమ పార్టీలోకి చేర్చుకునే క్రమంలో వారితో రాజీనామా చేయించి ఉపఎన్నికలను ఎదుర్కొంటున్న కమలదళం.. తమ చర్యలకు ప్రజామోదం పొందే విషయంలో కొన్నిసార్లు విఫలమవుతోంది. ప్రజలకంటే ముందు సొంత పార్టీలోనే వ్యతిరేకత, సహాయ నిరాకరణ ఎదుర్కోవాల్సి వస్తోంది. హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ సహా పలు రాష్ట్రాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు పార్టీలు మారిన కారణంగానే ఉప ఎన్నికలు వచ్చాయి. మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లో ఒక సీటు మినహా మరెక్కడా ఈ ఫిరాయింపులను ప్రజలు ఆమోదించలేదు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతను నెత్తిన పెట్టుకున్న చందంగా పార్టీ అధినాయకత్వం వ్యవహరిస్తుందన్న భావన స్థానిక బీజేపీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. కొన్ని చోట్ల నేతలు తిరుగుబాటు చేసి రెబెల్ అభ్యర్థులుగా పోటీ చేసి బీజేపీకి నష్టం కల్గిస్తుంటే.. కొన్ని చోట్ల కార్యకర్తలు, క్యాడర్ సహాయ నిరాకరణ కారణంగా కూడా పార్టీ నష్టపోతోంది. పార్టీకి నేతలు, కార్యకర్తల విషయంలో కొరత లేనప్పుడు ఇతర పార్టీల నుంచి దిగుమతులు ఎందుకు అన్న మౌలిక ప్రశ్న వారి నుంచి ఎదురవుతోంది. పార్టీకి విధేయంగా దశాబ్దాలుగా పనిచేసినవారికి ఇచ్చే గౌరవం, గుర్తింపు ఏముంది అన్న అసహనం వారిలో వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో నేతలను ఇతర పార్టీల నుంచి దిగుమతి చేసుకోవడం నిలిపేసి, తమ స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని, విధేయులైన పార్టీ కార్యకర్తలకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఇదే చివరి డీఎస్సీ కాదు

### -డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క



**టీ మీడియా జులై 14 ,హైదరాబాద్ :** డీఎస్సీపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళన చెందవద్దని ఇదే చివరి డీఎస్సీ కాదని సూచించారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, 5 నుంచి 6వేల పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ వాయిదా వేస్తే పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.

3లో..

## తెరుచుకున్న రత్న భాండాగారం..



**టీ మీడియా జులై 14 ,పూరీ :** జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం తలుపులు ఎట్టకేలకు తెరుచుకున్నాయి. దాదాపు 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తలుపులను తెరిచారు. మధ్యాహ్నం 1.28 గంటలకు రత్న భాండాగారం తలుపులు తెరిచే ప్రక్రియను ప్రారంభించారు.

3లో..




**నిర్యాణము**
ది. 04-07-2024 గురువారం రోజున
మా నాన్నగారైన
శ్రీ అయినాల రాంబాబు గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
పెద్దకర్మ : ది. 15-07-2024 సోమవారం రోజున
మంచికంటి భవన్, CPM ఆఫీస్ ప్రక్కన,
NSP క్యాంప్, ఖమ్మం నందు జరుపబడును.
కావున తెలియపర్చనైనది.
కీ॥శే॥ అయినాల రాంబాబు గారు
మరణం : 04-07-2024
భార్య : ప్రమీల
కుమార్తె-అల్లుడు : మౌనిక - అభినవ్
ఇట్లు - కుమారుడు : అయినాల సాకేత్
సెల్ : 9347084345





# స్కూల్ షెడ్డు వేశాం.. టీచర్‌ను పంపండి సారూ

**టి మీడియా జులై14, అనంతగిరి (అల్లూరి) :**

గ్రామంలో అందరూ చందాలు పోగేసి స్కూల్ షెడ్డు కట్టుకున్నారు. అధికారులు చెప్పిన ప్రకారం%ౌ% టీచర్‌ను పంపాలంటూ తెంగల్‌బంధ గ్రామంలోని ఆదివాసీ పిల్లలు, పెద్దలు మోకరించి దండం పెట్టి బతిమాలుకుంటూ తమ ఆవేదనను ఆదివారం విన్నవించారు. తెగలబంద యువజన సంఘం నాయకులు. గిరిజన సంఘం నాయకులు పాండవుల సత్యారావు వివరాల ప్రకారం. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం కివర్ల పంచాయతీ తెంగల్ బంధ గ్రామంలో కొండదొర ఆదివాసి గిరిజనులు 136 మంది జనాభా 28 కుటుంబాలు కొండ శిగరం గ్రామ పై జీవనం సాగిస్తున్నారు. వారి పిల్లలు గంగవరం గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నారు 26 మంది పిల్లలు- వర్షాకాలం వస్తే రెండు గెడ్డలను దాటుకుంటూ రాను %-% పోను నాలుగు కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లవలసిన పరిస్థితి. ఈ మధ్యకాలంలో భారీ వర్షాలు కారణంగా గెడ్డను దాటలేకపోతున్న వారి పిల్లల బాధలు చూసి గ్రామస్తులంతా ఆందోళన చేపట్టారు. ఈ విషయాన్ని



జాతీయ పత్రికలు ప్రాంతీయ మీడియా ప్రచురించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు అనంతగిరి స్థానిక ఎంఈఒ గ్రామాన్ని సందర్శించారు. స్కూల్ కోసం రేకుల షెడ్డు కడితే ప్రత్యామ్నాయ స్కూలు, భాష వాళ్ళని ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులకు నివేదిక వేస్తామని చెప్పడంతో తేదీ 2/ స్పెషల్/ఎంఈఒ/2024 డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కి లేఖ రాశారు. ఈ విషయంపై స్థానిక గిరిజనులు గ్రామ సమావేశం ఏర్పాటు చేసుకొని వారం రోజుల్లోగా స్కూల్ షెడ్డు నిర్మాణం చేసుకోవాలని నిర్ణయించారు. దీనికి గ్రామంలోని ప్రతి కుటుంబం 500 రూపాయలు చందాలు వేసుకున్నారు. సొంత పనులు మానుకొని 7 వారం రోజుల్లో స్కూల్ షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు.

ఈ విషయంపై స్పందన 5-7-2024 జిల్లా కలెక్టర్ కి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.గోవిందరావు తెలిపారు. గ్రామస్తులు పాండవుల సత్యారావు. గ్రామ మహిళలు పాల్గని తమ గ్రామానికి ఓ టీచర్‌ను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందించారు. తక్షణమే స్కూల్ టీచర్ ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అయితే నేటికి వారం రోజులు అవుతుంది చుట్టుపక్క గ్రామాల్లో స్కూల్లో పిల్లలంతా చదువుకుంటున్నారు. కానీ వారి పిల్లలు మాత్రం ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నారు. స్కూల్ కోసం షెడ్డు నిర్మాణం చేసుకొని నేటికీ మూడు రోజులు పూర్తవుతున్నప్పటికీ నేటికీ ఒక టీచర్‌ను కూడా నియమించలేదు. తక్షణమే టీచర్ నియమించాలంటూ కలెక్టర్‌కి ప్రాజెక్ట్ అధికారికి చేతులు జోడించి నమస్కరిస్తూ ఆదివాసీ గిరిజన పిల్లలు పెద్దలు వేడుకున్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తుంబూరు దయాకర్ రెడ్డి

**టీ మీడియా, జులై 14,ఖమ్మం బ్యూరో :**



వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు అంబటి సుబ్బారావు, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అంబటి ఈశ్వర్ ఆధ్వర్యంలో అక్కడి వృద్ధులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి హాజరయ్యారు. టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో దోమలు వ్యాప్తి చెంది, అనారోగ్యానికి గురిచేస్తాయన్నారు. కావున వాటిని తొలగించడంతో పాటు ఇంటి పరిశర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పంచాయతీ, వైద్యశాఖలు నిత్యం గ్రామాల్లో పర్యటించి, ప్రజలను చైతన్య పరచడంతో పాటు వారి సేవలను అందించాలని సూచించారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిన తండ్రి,కుమారులను ప్రత్యేకంగా అభినందించారు

# కాంట్రాక్టర్ లపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**టీ మీడియా జులై 14 గోదావరిఖని ప్రతినిధి:**

గోదావరిఖనికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అనే సింగరేణి కాంట్రాక్టర్ శ్రీరాంపూర్ లో ఆన్లైన్ టెండర్ ద్వారా వచ్చిన కాంట్రాక్ట్ పనులను శ్రీరాంపూర్ లో చేస్తుండగా తోటి కాంట్రాక్టర్లు అతను ఇక్కడి వాడు కాదు అని, ఇక్కడ పనులు ఎలా చేస్తావని, పనులను అడ్డుకుంటూ భౌతిక దాడులకు పాల్పడుతూ, మానసిక వేధింపులకు గురి చేయడంతో కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మృతి చెందాడని, అతని మృతికి కారకులైన తోటి సింగరేణి కాంట్రాక్టర్లు, సింగరేణి అధికారులపై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అతని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా సింగరేణి నుండి, కాంట్రాక్టర్ల నుండి ఇప్పించాలని, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి బ్రతుకు తెరువు కోసం సింగరేణిలో కాంట్రాక్టర్ గా నమోదయి పలు పనులను ఆన్లైన్ టెండర్ ద్వారా దక్కించుకొని పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని,ఆయన తెలిపారు. శ్రీరాంపూర్ లో కాంట్రాక్ట్ పనులు చేస్తుండగా శ్రీనివాస్ రెడ్డిని అక్కడి సింగరేణి కాంట్రాక్టర్లు ఇది మాకు సంబంధించిన ఏరియ ఇక్కడ పనులు ఎలా చేస్తావని, అడ్డుకొని భౌతిక దాడులు చేస్తూ, పనిముట్లను లాక్కొని వేధింపులకు గురి చేయడంతో, మానసిక ఒత్తిడికి గురై మృతి చెందాడని ఆయన ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి శ్రీనివాస్ రెడ్డిని వేధింపులకు గురిచేసిన శ్రీరాంపూర్ కాంట్రాక్టర్లు, సింగరేణి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా భవిష్యత్తులో సింగరేణిలో ఇలాంటి దాడులకు పాల్పడకుండా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ దివాకర టి ఎస్

**టీ మీడియా,జూలై14,ములుగు బ్యూరో**

ములుగు జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నామని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతుందని, సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓ, లు, ఎంపిఓ,లు తప్పకుండా హాజరు కావాలని ఆయన ఆదేశించారు.

## నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే బాలకృష్ణ..?

- అభివృద్ధి పనులు ప్రారంభం

**టి మీడియా జులై14,హిందూపురం :**



సొంత నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అదే సమయంలో గత వైసీపీ పాలనపై తనదైన స్టైల్‌లో విరుచుకుపడ్డారు ఎమ్మెల్యే బాలయ్య. హిందూపురంలి పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాలకృష్ణకు కొడికొండ చెక్ పోస్ట్ దగ్గర టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిలుమత్తూరు మండలం సోమగట్టలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు.హిందూపురం మండలం కొటిపి దగ్గర అర్ధాంతరంగా నిలిచిపోయిన టిడ్కో ఇళ్లను పరిశీలించారు బాలకృష్ణ. టిడ్కో ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో నూతన సబ్ స్టేషన్ ఏర్పాటుకు నాలుగు కోట్ల వ్యయంతో భూమి పూజ చేశారు. మరో ఆరు నెలల్లో టిడ్కో ఇల్లు పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు ఇస్తామన్నారు. హిందూపురం మున్సిపల్ పరిధిలోని పరిగి బస్టాండ్ దగ్గర 26 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. హిందూపురం సిద్ధి సాయిబాబా ఆలయ సమీపంలో కైవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు బాలకృష్ణ. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. మూడేళ్లలో మూడు రాజధానులంటూ జగన్ కాలయాపన చేశారనీ.. ఇసుక మద్యం అమ్మకాల్లో భారీ స్కామ్ చేశారనీ ఆరోపించారుహిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పనపై వైద్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వం వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిందన్నారు. తాము ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. హిందూపురంలో 40 ఏళ్ల క్రితమే పారిశ్రామికవాడ నిర్మించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్?కి దక్కిందన్నారు. ఆయన స్ఫూర్తితో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు ఎమ్మెల్యే బాలకృష్ణ.

## స్నేహితుని మృతి పట్ల భార్యకు ఆర్థిక సాయం

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 2009 బ్యాచ్ తోటి మిత్రులతో చదువుకున్నా పెద్దమందడి గ్రామానికి చెందిన రాఘవేందర్ గత ఆరు నెలల క్రితం అకస్మికంగా చనిపోయిన విషయం తెలుసుకొని తమ మిత్రులు ఆర్థిక సహాయంగా వారి కుటుంబానికి తమ వంతుగా 60,000/- రూపాయలు అందజేశారు. పిల్లల చదువుల కొరకు ఉపయోగించుకోవాలని మిత్రులు సూచిస్తూ ఎప్పుడు కూడా తమ స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇస్తున్నామని తోటి మిత్రులు తెలియజేశారు.

## మేడేపల్లి విద్యార్థులకు బ్రాంజ్ మెడల్

**టి మీడియా జులై14, ముదిగొండ :**




రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ మూడు రోజులుగా 12- 7-2024 నుండి 14-7-2024 వరకు కల్వకుర్తి నాగర్ కర్నూలు జిల్లా లో జరిగిన లీగ్ మ్యాచెస్ లో బి ఫుల్ నుండి మెదక్ మంచిర్యాలపై విజయం సాధించి సెమీస్ కి ఎంటర్ అయి సెమీఫైనల్ లో మహబూబ్నగర్ పై ఒకటి ఒకటి గోల్స్ తో డ్రా గా నిలిచి బ్రాంచ్ మెడల్ కైవసం చేసుకుంది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎం తనుశ్రీ భయ్యాం కీర్తి (గోల్ కీపర్) బ్రాంజ్ మెడల్ గెల్చుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి నాగేశ్వరరావు తెలియజేశారు ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే సబ్ జూనియర్ ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో మేడేపల్లి నుంచి ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికై బ్రాంజ్ మెడల్ సాధించడం పట్ల పిడీ లు బియ్యని కృష్ణయ్య , ఎస్ శ్రీనివాస్, ఎంపీపీ సామినేని హరిప్రసాద్ , మాజీ సర్పంచ్లు సామినేని రమేష్,కొత్తపల్లి నాగలక్ష్మి , గ్రామ పెద్దలు భాస్కర్ రావు ఉపేందర్ పోటు ప్రసాద్ శంకర్ రావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివిధ ప్రకటనలో అభినందనలు తెలియజేశారు

## కిష్టారం'ఆవాసాలకు ' సింగరేణి పరిస్కారం చూపేనా

**టీ మీడియా, జులై 14, సత్తుపల్లి**



సత్తుపల్లి మండల పరిధిలో గల కిష్టారం గ్రామంలోని సింగరేణి ప్రభావిత ఎస్సి, బీసీ కాలనీ లో పర్యటించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సింగరేణి బ్లాస్టింగ్ వలన కాలనీలోని శిథిలావస్థకు చేరుకున్న పలు కాలనీ ఇల్లు బాంబు బ్లాస్టింగ్ వలన స్లాబ్ పెచ్చుకులు ఊడడం,మరికొన్ని కూలిపోవడం జరిగాయి కాలనీలో ప్రతి ఇంటింటికి తిరిగి వారి ఇల్లులను కిష్టారం సింగరేణి పిఓ నర్సింహారావు తో కలిసి పరిశీలించారు కిష్టారం సింగరేణి అధికారలతో మాట్లాడిన డాక్టర్ మట్టా దయానంద్ త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలి అని సూచించారు గతంలో బాంబు పేలుళ్లకు స్లాబులు కూలి గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాంబ్ స్క్వాడ్ తనిఖీలు, చేసిన ఎస్ఐ అశోక్ రెడ్డి

**టీ మీడియా జులై 14 ఓదెల:**



పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం,రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్, ఐజీ,అదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామలలో నెలవారి తనిఖీలలో భాగంగా బాంబు స్క్వాడ్ బ్రిడ్జిలను, రహదారులను, కలవర్ట్ లను, తనిఖీ చేసిన ఎస్ ఐ, అశోక్ రెడ్డి. తో పాటు, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.

# ప్రజల పక్షాన పోరాటం చేస్తాం

- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**టీ మీడియా, జులై 14, గోదావరిఖని ప్రతినిధి:**




ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని, ఇచ్చిన హా హామీలను నెరవేర్చాలని, ప్రజలు కోరుకుంటున్నారని రామగుండం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు రామగుండం రచ్చబండ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరు కంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖని పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటిచందర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలైన మహిళలకు 2500 రూపాయలు, రైతు భరోసా 15వేల ,వృద్ధులకు 4000, వికలాంగులకు 6000కు పెంపు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు జాబ్ క్యాలండర్ తదితర హామీలను నెరవేర్చాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్లాకుల వేలం నిర్ణయాన్ని సింగరేణి పట్ల వారి విధానాన్ని ఎండగట్టి రచ్చబండ కార్యక్రమం తీర్మానాలు చేయడం జరుగుతుందని అన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, మాజీమంత్రి కొప్పులఈశ్వర్ నాయకత్వం అలుపెరుగని పోరాటం సాగించి, ఎన్నో కేసులు ఎదుర్కొని జైలుకు సైతం వెళ్ళామని గుర్తు చేశారు. రామగుండం నియోజకవర్గంలో తాము ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాలు పాలన సాగించిన సమయంలో, రామగుండం నియోజకవర్గ ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న మెడికల్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, అనేక అభివృద్ధి కార్యక్రమాలను తమ నియోజకవర్గంలో చేశామని చెప్పారు. రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ పునర్ వైభవం కోసం కృషి చేస్తామని, నాయకులు, కార్యకర్తలు, అందరూ సైనికులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,పిటి స్వామి, నడిపల్లి మురళీధర్ రావు, మాజీ జెడ్పిటిసిలు, మాజీకార్పొరేటర్లు, మహిళా నాయకురాలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బి.ఆర్.యస్ పార్టీ ఖాళీ కానుందా ?

- మాజీ ప్రజా ప్రధినిధులు బీజేపీలో చేరనున్నారా

**టీ మీడియా జులై 14 చిన్నంబావి:**



మండలం లో బి.ఆర్.యస్.పార్టీ ఖాళీ కానుందా,మండల మాజీ ప్రజా ప్రదినిధులు బీజేపీ లో చేరనున్నారా అనే ప్రశ్నలకు అవును అనే సమాధానం మండలం లో గట్టిగానే వినిపిస్తుంది.మాజీ ప్రజా ప్రతినిధులు బీజేపీ లో చేరడానికి మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి,వైఖరే ప్రధాన కారణమని మండలం లో వినిపిస్తున్న మాట మాజీ ప్రజా ప్రతినిధులు బీజేపీ లో చేరడానికి గల కారణాలు వెతికితే గత పార్లమెంట్ ఎన్నికలో మండలం లో బీజేపీ కి దాదాపు మూడు వేల ఆరు వందల ఓట్లు రావడం,రాబోయే రోజుల్లో కొల్లాపూర్ లో బీజేపీ పార్టీ బల పడే దిశగా ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు సుధాకర్ రావు,నిత్యం ప్రజల్లో వుండటం,కార్యకర్తలకు ఏ కష్టం వొచ్చిన అండగా వుండటం,అందుకే మాజీ ప్రజా ప్రతినిధులు బీజేపీ పార్టీ లో చేరాడనికి సిద్ధం అయ్యారనే ప్రచారం మండలం లో గట్టిగా వినిపిస్తోంది.మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే వైఖరిని తప్పు పట్టడానికి గల ప్రధాన కారణం ఏమిటి అంటే ఓటమి చెందిన తరువాత ఎనిమిది నెలలో ఒకటి,రెండు, సార్లు మినహాయిస్తే ,ఆయన మండలానికి పెద్దగా రాక పోవడం,ఆయన ఓటమి తరువాత మండల నాయకులు, కార్యకర్తలు ను కలవక పోవడం,ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయక పోవడం ఇలా అనేక విషయాలలో మాజీ ఎమ్మెల్యే వైఖరి పై మండల నాయకులు కార్యకర్తలు అసంతృప్తి తో వున్నారు అనే టాక్ పెద్ద మొత్తం లో వినిపిస్తుంది.మాజీ ఎమ్మెల్యే వైఖరి కారణం గానే మండలం లో కీలక పదవులు అనుభవించిన మాజీ ప్రజా ప్రతినిధులు బీజేపీ లో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు అని బీజేపీ నాయకులతో చర్చలు ఫలించి అంతా సవ్యంగా జరిగితే ఆగష్టు నెల పదోవ తేది లోపు బీజేపీ లో చేరడానికి ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారని ప్రధానం గా వినిపిస్తున్న మాట,మండల నాయకుల తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్,లు ఎంపీటీసీ లు,పెద్ద మొత్తం గా చేరుతారనే ప్రచారం మండలం లో ప్రధానం గా వినిపిస్తుంది,మరి మండల రాజకీయాలు ఏ విధంగా మరుతాయో వేచి చూడాల్సి ఉంది.

## మహానంది క్షేత్రంలో ఆలయ శుద్ధి కార్యక్రమం

**టీ మీడియా, జూలై 14, మహానంది:**



మహానంది క్షేత్రంలో తొలి ఏకాదశి,వర్ష ఋతువు ప్రారంభం సందర్భంగా క్రిమి కీటకాలు ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా ఆలయ శుద్ధి కార్యక్రమం ఆలయ ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు.ముందుగా గణపతి పూజ,పుణ్యాహవాచనం పూజల అనంతరం వివిధ మూలికా,సుగంధ ద్రవ్యాలతో గర్భాలయం, అంతరాలయం ప్రాకారాలు, గోపురాలు,ధ్వజ స్తంభాలు, మండపాలు, పాకశాల,యాగశాల,గోపురములు ప్రతి భాగాన్ని, శాస్త్రబద్ధంగా శుద్ధి చేశారు.ఈ ఆలయ శుద్ధి కార్యక్రమంలో ,మనగుడి మన ఊరు మన బాధ్యత పేరుతో గల సేవా సమితికి చెందిన సుమారు 200మంది సేవకులు భక్తులు పాల్గొన్నారు. సేవకు వచ్చిన భక్తులు మాట్లాడుతూ.. మహానందదీశ్వర స్వామి ఆలయ శుద్ధి కార్యక్రమంలో, మేము భాగస్వాములం కావడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, వేద పండితులు రవిశంకర అవధాని, ప్రధాన అర్చకులు అర్జున శర్మ, ఆలయ సిబ్బంది,సేవకులు పాల్గొన్నారు.

## మిగిలిన ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

- టి ఎస్ యుటిఎఫ్ డిమాండ్

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**




మిగిలిన ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆదివారం టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ఆఫీస్ బేర్స్ సమావేశం జరిగింది.జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.రవిప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్యలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నిలిచి పోయిన ఉపాధ్యాయుల పదోన్నతి, బదిలీల ప్రక్రియను పూర్తి చేయడం ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు. ఇంకా మిగిలిపోయిన పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. అనేక పాఠశాలలో ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేసే వరకు విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆయా పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని, పిఆర్సిని విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు యం.డి.హమీద్, కార్యదర్శులు బి.వెంకటేష్,పి. శ్రీనివాస్ గౌడ్, హన్మంతు,తిమ్మప్ప లక్ష్మణ్ గౌడ్, రామన్ గౌడు,జి. మురళి ఎస్.వెంకటయ్య,ఏ వెంకటేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## గణిత బోధకులకు దరఖాస్తులు ఆహ్వానం

**టీ మీడియా, జులై 14,కారేపల్లి:**

కారేపల్లి ఆదర్శ పాఠశాల నందు 6నుంచి 8 వ తరగతులకు గణితము బోధించుటకు అవర్లి బేస్డ్ టీచర్ల కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆహ్వా ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ తెలిపారు. బీఎస్సీ లేదా ఎంఎస్ బీఈడీ విద్యారత కలిగి ఉండాలని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత తో ప్రిన్సిపాల్ తెలిపారు పిరియడ్ కు రూ. 182 చొప్పున 100 పిరియాడ్ లకు మించకుండా గౌరవ వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 19వ తారీఖు లోపు అర్హత ధృవ పత్రాల నకళ్ళతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికను ఇంటర్వ్యూ డెమో క్లాసుల ఆధారంగా జరుగుతాయని తెలిపారు.

## ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పోరేటర్ ముస్తఫా

**టీ మీడియా,జులై 14,గోదావరిఖని :**



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ కార్పోరేటర్ ఎండి ముస్తఫా అన్నారు.స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా 44వ డివిజన్ లో ఆదివారం పర్యటించారు. కాలనీ అంతటా కాలి నడకన తిరుగుతూ కులర్లను,కాలువలను, పూల కుండిలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ ముస్తఫా మాట్లాడుతూ... దోమలు వృద్ధి చెందకుండా, డెంగ్యూ,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.వేడి చేసిన నీటిని త్రాగలని,కరెంట్ స్తంభాలను దూరంగా ఉండి షాక్ బారిన పడకుండా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షాదిక్ పాషా,ఏ.ఎన్.ఎం శశికళ,ఆశ వర్కర్ స్వర్ణ, అర్.పి రాజేశ్వరి, అంగన్ వాడి టీచర్లు మల్లేశ్వరి,శోభ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజా శ్రీనివాస్,మూస్కె శ్రీనివాస్, పీక అరుణ్ కుమార్, సిరిపురం మహేశ్, సూపర్వైజర్ ఉమామహేశ్ పాల్గోన్నారు.

## మారెమ్మ తల్లి దేవస్థానానికి నీటి మోటర్ విరాళం

**టీ మీడియా, జూలై 14, మహానంది:**



మహానంది ఫారంలోని శ్రీ మారెమ్మ తల్లి దేవస్థానానికి రూ.30 వేల విలువ కలిగిన వన్ హెచ్ పి సబ్మర్సిబల్ వాటర్ మోటర్ నీ విరాళంగా అందజేశారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలం, నాగిశెట్టిపల్లే గ్రామ వాస్తవ్యులు ఏస్.రమేష్ నాయక్(ఆటోమొబైల్ సాఫ్ట్వేర్ ఇంజనీర్) విరాళంగా అందించారు. ఫారం గ్రామానికి చెందిన బేతంచర్ల ప్రాథమిక పాఠశాల (మెయిన్) ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్ నాయక్, డి.శాంసన్, బి.వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారికి అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ )నెట్ వర్క్ భహిరంగ లేఖ



గౌరవ మాజీ మంత్రి వర్యులు, ఎంమ్మెల్యే అయిన తన్నీరు హరీష్ రావు గారికి అఖిల భారత బ్రాహ్మణ (సర్వీస్ )నెట్వర్క్ నుండి నమస్కారం లు.తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ గురించి మీరు సియం రేవంత్ రెడ్డి గారి కి లేఖ వ్రాసి నందుకు,పరిషత్ అనేది ఉంది అని మీకు గుర్తు ఉన్నం దుకు ధన్యవాదములు.దేశం లొ మొదటి సారిగా బ్రాహ్మణ లకు కుల ధ్రువీకరణ లు ఇచ్చింది కేసీఆర్ గారి ప్రభుత్వం,ఏడాది కి రు 100కోట్లు బ్రాహ్మణ పరిషత్ కి అని ప్రకటన చేసింది కేసీఆర్ గారు మాత్రమే.ఈ విషయం లొ సందేహాలు వద్దు.. మీరు రాసిన లేఖ కు సియం గారి స్పందన గురించి మాకు తెలియదు. స్పందన ఉంటే తెలియ చేస్తారు అని భావిస్తున్నాము.

మీరు మాత్రం మేము మీకు రాసే ఈ లేఖ పై వెంటనే స్పందిస్తారు అని అనుకోంటున్న ము.మాకు కొన్ని సందేహా లు పరిషత్ గురించి,మీ లేఖ పై ఉన్నాయి నివృత్తి చేయండి.

సందేహాలు

1)2023లొ పరిషత్ ద్వారా ఎంపిక అయిన వారు అన్నారు..ఎంపిక లు (విదేశీ విద్య,బెస్ట్ ఇతరత్ర పధకాలు )ఎంపిక లు కేసీఆర్ గారు సి ఎం గా ఉన్న ప్పుడు..అటుతరువాత 4నెలల కు నోటిఫికేషన్ వచ్చింది. ఎందుకు ఎంపిక చేసిన లబ్ధిదారులు ఖాతా లొ అప్పుడు జమ చేయలేదు..ఇప్పుడు ఆ లబ్ధిదారులు ఇబ్బంది కి కారణం,ఈ ప్రభుత్వం న.గత ప్రభుత్వం న.

2).నోటిఫికేషన్ కు ముందు వస్తోంది అని తెలిసి గత ప్రభుత్వం ఎందుకు దరఖాస్తు లు తీసుకొన్నారు.పరిషత్ ఏర్పడిన తరువాత బెస్ట్ స్కీమ్ కు మొదటి సారిగా (1867)ధరకాస్థులు పెద్ద ఎత్తున రావడానికి కారణం వెంటబడి,అశలు లేపి బ్రాహ్మణ లు తో దరఖాస్తు చేయించింది ఎవరు..?.

3,ఎడాది కి రు 100కోట్లు ప్రకటన చేసి, మొత్తం కాలం లొ గత ప్రభుత్వం పరిషత్ కి విడుదల చేసింది ఏంత. గడిచిన 5ఏళ్ల లొ మీ లెక్కల ప్రకారం రు 500ల కోట్లు విడుదల చెయ్యాలి చేశారా.?

4).పరిషత్ అనేది సొసైటీ,బైలా ప్రకారం.సభ్యత్వం డ్రైవ్ చెయ్యాలి ఎందుకు చెయ్యలేదు.ప్రతీ ఏడాది సొసైటీ జమ,ఖర్చు లు అడిట్ రిపోర్ట్ రిజిస్టర్ ఆఫ్ సొసైటీ కి ఇచ్చి ఆమోదం పొండాలి.పొందారా..?

5).పరిషత్ ఏర్పాటు చేసి నప్పుడు ఎంత మంది ఉన్నారు. ఇప్పుడు అంతే ఉన్నారు.అందరు అవుట్ సోర్సింగ్ వాళ్ళు..వాళ్ళ వేతనా ల కు కూడా పరిషత్ ఖాత లొ డబ్బులు లేకుండ చేసింది.ఈ ప్రభుత్వం న.2023ఏప్రి యల్ నుండి.2024మార్చి వరకు వెత న మొత్తం సొసైటీ ఖాతా లొ ఉంచ వల్సిన బాధ్యత.గత ప్రభుత్వం ది కాదా.?

6)హైదరాబాద్ లొ 12 కోట్లు తో మీరు కట్టిన భవనం సామాన్య బ్రాహ్మణ లు కు ఎ విధంగా ఉపయోగ పడుతుంది.కార్పొరేట్ అధ్యాత్మిక వాదు ల కోసం కాదా ..?..ఖమ్మం,మధిర లొ బ్రాహ్మణ భవనాలు ఆగి పోయింది మీరు ఆర్థిక మంత్రి గ ఉన్న కాలం లొ..టోకెన్ జారీ అయినా కాంట్రాక్టర్లు కు బిల్లు లు ఇవ్వక 2023మార్చి కి ముందే ఆగి పోయాయా యి..ఆగి పోవడానికి కారణం ఎవరు..?

మొత్తం గ చూస్తే గత ప్రభుత్వం ఎన్నికలకు 6నెలల ముందు నుండి ఆడిన నాటకం లొ తెలంగాణ లోని బ్రాహ్మణ లు పావులుఅయ్యారు.కనీసం జమ,ఖర్చు లు వివరాలు కూడ లేఖ పోవడం వల్ల ఈ ప్రభుత్వం ఇంకా పరిషత్ పై నిర్ణయం తీసుకొనే అవకాశం వెంటనే లేకుండా పోయింది అను కొంటున్నాము.సీఎం రేవంత్ గారికి లేఖ, ఆర్థిక మంత్రి గారికి స్వయం గ కల్సి నెట్ వర్క్ ఆధ్వర్యంలో వినతి ఇచ్చాము. దయచేసి మేము లెవ నెత్తిన సందేహం లకు సమాధానం ఇవ్వండి.

**ఇట్లు**
**అఖిలభారత బ్రాహ్మణ (సర్వీస్ )నేట్ వర్క్ తరుపున**
**శనగపాటి మురళి కృష్ణ (కన్వీనర్ )**

# పరామర్శించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జులై 14, వనపర్తి బ్యూరో :**



జిల్లా పరిషత్ సూపరిడెంట్ భాను ప్రకాష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడని తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధార్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి బాబా,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలో అనంతరం వనపర్తి పట్టణం ఏడవ వార్డుకు చెందిన మున్సిపాలిటీ వాటర్ లైన్మెన్ మన్నెం దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారెడ్డి వారి చిత్రపటానికి పూలువేసి సంతాపం తెలియజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, కదిరే రాములు,నందిమల యాదయ్య, కమ్మర్ మియా మహేష్,చరణ్,రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న పెద్ద పట్నం

**టీ మీడియా, జులై 14,ఓదెల:**



పెద్దపెల్లి జిల్లాలో నీ ఓదెల మండలంలో, ప్రసిద్ధిగాంచిన, శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆవరణలో, పెద్దపట్నం,వేసి ఒగ్గు పూజారులతో, స్వామివారికి, కళ్యాణం నిర్వహించారు, కళ్యాణం, తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు, పాల్గొన్నారు, బ్రహ్మోత్సవాల్లో భాగంగా, స్వామివారికి బోనాలు ఎత్తి, అనంతరం, అగ్నిగుండం, ప్రజ్వలన, చేశారు,సోమవారం ఉదయం, అగ్రిగుండం దాటుట, అనంతరం పూర్ణాహుతితో, బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి, ఇట్టి కార్యక్రమానికి, ఈవో బుట్ట సదయ్య, ఎస్ఐ అశోక్ రెడ్డి, తాగు ఏర్పాట్లు చేయడం జరిగింది.



# మహానంది క్షేత్రాభివృద్ధికి తోడ్పడండి..

- **జనసేన నాయకులు**

**టీ మీడియా, జూలై 14, మహానంది:**

మహానంది క్షేత్రాభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ నుమహానంది మండల జనసేన నాయకులు మారెడ్డి రామయ్య, మల్లిఖార్జున కోరారు.ఆదివారం నంద్యాలలోని ఇంద్రప్రస్త హొటల్లో మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మహానంది క్షేత్రం దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రసిద్ధిగాంచినప్పటికీ, మరింత ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా, అభివృద్ధి చెందాలన్న అవశ్యకత ఎంతో ఉందన్నారు. పలు విషయాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గురునాద్ ,కిరణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సారెస్పీ, లష్కర్, గుండెపోటుతో మృతి

**టీ మీడియా,జులై 14, ఓదెల:**



పెద్దపల్లి జిల్లా,ఓదెల మండలం కనగర్తి గ్రామ నివాసులైన పెరిక వీరస్వామి ప్రభుత్వ ఉద్యోగిగా గత కొన్ని సంవత్సరాలుగా ఓదెల మండల తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోగా విధుల కొనసాగించారు ఈ మధ్యకాలంలో ఎస్సారెస్పీ శాఖకు బదిలీ అయి లస్కర్ గా విధులు నిర్వహిస్తున్నారు ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించారు భార్య జ్యోతి కూతుళ్లు హన్సిక హర్షిత తో పాటు కుటుంబ సభ్యులు బంధువులతో స్నేహితులతో ఎప్పటికీ పలకరిస్తూ అందరితో కలిసిమెలిసి ఉన్న వ్యక్తి తెల్లవారేసరికి హార్ట్ ఎటాక్ తో మరణించడంతో కుటుంబ సభ్యులు,కన్నీరు మున్నీరుగా విలపించినారు ప్రజా ప్రతినిధులు నాయకులు పలు శాఖల అధికారులు సిబ్బంది ప్రగాఢ సానుభూతి తెలిపినారు.

మొదటి పేజీ తరువాయి

# ఇదే చివరి డీఎస్సీ కాదు

**-డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క**

**టీ మీడియా జులై 14 ,హైదరాబాద్ :** డీఎస్సీపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఆందోళన చెందవద్దని ఇదే చివరి డీఎస్సీ కాదని సూచించారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, 5 నుంచి 6వేల పోస్టులు భర్తీ చేస్తామని తెలిపారు. డీఎస్సీ వాయిదా వేస్తే పేద విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది%ô%. త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తాం అని తెలిపారు.విద్యావ్యవస్థ బలోపేతం, పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలని డీఎస్సీ ప్రకటించాం అని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను గాలికి వదిలేసిందని.. పదేళ్లు అధికారంలో ఉన్నా గత ప్రభుత్వం డీఎస్సీని నిర్వహించలేదు. ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ విడుదల చేసి ఓట్ల కోసం తాపత్రయపడ్డారు అని అన్నారు.మా ప్రభుత్వం రాగానే 11వేలకు పైగా పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చాం.. 16వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్టు గుర్తించి 19,718 మంది టీచర్ల ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాం అని తెలిపారు. ఇక ఇప్పటికే 2 లక్షల 500మందికి పైగా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారని%ô%. మొత్తం 2 లక్షల 79 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని వెల్లడించారు.ఇక డీఎస్సీ పోస్ట్ పోన్ చేయమని కొంతమంది ధర్నాలు చేస్తున్నారు. మా ప్రభుత్వం రాగానే గ్రూప్ 1 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహించి రిజల్ట్ ఇచ్చాం. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలతో నిరుద్యోగ యువకులు నష్టపోయిన విషయాన్ని గుర్తించాం అని తెలిపారు. గ్రూప్ 2 కూడా గత ప్రభుత్వం మూడు సార్లు పోస్ట్ పోన్ చేసిందని%ô%. గ్రూప్ 3 కూడా నిర్వహించలేకపోతే మళ్ళీ మేం షెడ్యూల్ చేశాం అని పేర్కొన్నారు.ఇవి కాక వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 13,321 పోస్టులను టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో భర్తీ చేస్తున్నాం. డీఎస్సీని కూడా పకడ్బందీగా నిర్వహిస్తాం. మరో డీఎస్సీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలోనే పోస్టుల సంఖ్యతో నోటిఫికేషన్ విడుదల చేస్తాం. అందరూ మంచిగా ప్రిపేర్ అయ్యి ఉద్యోగాలు సాధించి విద్యార్థులకు మంచి విద్యను అందించాలని కోరుతున్నాం అని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు.

# తెరుచుకున్న రత్న భాండాగారం..

**టీ మీడియా జులై 14 ,పూరీ :**జగన్నాథుడి ఆలయంలోని రత్న భాండాగారం తలుపులు ఎట్టకేలకు తెరుచుకున్నాయి. దాదాపు 46 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తలుపులను తెరిచారు. మధ్యాహ్నం 1.28 గంటలకు రత్న భాండాగారం తలుపులు తెరిచే ప్రక్రియను ప్రారంభించారు. ఆ తర్వాత కొంత సమయానికి తలుపులు తెరుచుకున్నాయి. ఈ విషయాన్ని ఒడిశా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మొత్తం 11 మంది సిబ్బంది రంగంలోకి దిగి ఈ తలుపులు తెరిచే ప్రక్రియ చేపట్టారు. తలుపులు తెరిచే సందర్భంగా ఆలయంలో జగన్నాథుడి సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేశారు. ఈసారి రత్న భాండాగారంలోని చెక్క పెట్టెల్లో భద్రపర్చిన ఆభరణాల లెక్కింపు ప్రక్రియనంతా డిజిటలైజ్ చేయనున్నారు. నిధిని మరో చోటకు తరలించేందుకు కొత్తగా ఆరు భారీ చెక్క పెట్టెలను ఏర్పాటు చేశారు. తలుపులు తెరిచేందుకు ఒడిశా హైకోర్టు మాజీ జడ్జి బిశ్వనాథ్ రథ్, శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అరబింద పాఢీతోపాటు సూపరింటెండెంట్ లోపలికి వెళ్లారు. వీళ్లతోపాటు నలుగురు ఆలయ సహాయకులు కూడా వెళ్లినట్టు అధికారులు వెల్లడించారు. ఈ భాండాగారం తలుపులు తెరిచే ముందు 'ఆజ్ఞ' పేరుతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ డాక్యుమెంటేషన్ తర్వాత లోపలి నిధిని వేరేచోటుకు తరలించనున్నారు. 1978లో చివరిసారి ఈ భాండాగారాన్ని తెరిచారు. ఆ సమయంలో లోపల ఉన్న సంపదను లెక్కించేందుకు 70 రోజుల సమయం పట్టింది. బంగారం, వెండితోపాటు వజ్రాలనూ గుర్తించారు. వీటన్నింటిని లెక్కించి ఓ జాబితా రూపొందించారు. ఈసారి లోపలి సంపదను లెక్కించేందుకు ఎన్ని రోజుల సమయం పడుతుందోనన్న ఉత్కంఠ కొనసాగుతోంది. అసలు లోపల ఏమున్నాయన్న ఆసక్తీ పెరుగుతున్నది. మరమ్మతులు పూర్తయ్యేదాకా సంపదను వేరేచోట భద్రపర్చనున్నారు.

# డబుల్ మర్డర్ కలకలం..

- **లవర్ ఫ్యామిలీని గొంతుకోసి హత్య.**

**టీ మీడియా, జులై 14,వరంగల్**

జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ప్రేమించిన యువతి తల్లిదండ్రులను ఓ ఉన్మాది దారుణంగా హత్య చేశాడు. అడ్డొచ్చిన యువతితోపాటు ఆమె సోదరుడిపై కూడా దాడికి తెగబడ్డాడు. ప్రేమించిన యువతిని ఆమె తల్లిదండ్రులు తనకు దూరంగా పెట్టారనే కక్షతోనే ఆ యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో యువతి తల్లి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయింది. ఆమె తండ్రిని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడు. యువతి కుటుంబం ఆరుబయట నిద్రిస్తుండగా అర్ధరాత్రి తల్వార్‌తో దాడి చేసి చంపేశాడు. ఈ ఘటనలో అమ్మాయికి, ఆమె సోదరుడికి తీవ్రగాయాలైయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం చింతలతండాలో ఈ దారుణం చోటు చేసుకుంది. గిర్నిబాయికి చెందిన నాగరాజు అలియాస్ బన్నీ చింతలతండా దీపిక కొద్ది రోజులుగా ప్రేమించుకున్నారు. వీరు మూడు నెలలు సహజీవనం కూడా చేశారు. ఆ తర్వాత నాగరాజు ప్రవర్తన నచ్చకపోవడంతో ఈ పంచాయితీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లింది. పోలీస్ స్టేషన్లో కాంప్రమైజ్ అయి ఎవరింటికి వారు వెళ్లిపోయారు.

తాను ప్రేమించిన యువతి తన నుంచి విడిపోవడానికి యువతి తల్లిదండ్రులే కారణమని, మా ఇద్దరినీ విడదీశారని కోపంతో ప్రియుడు నాగరాజు ఆ కుటుంబంపై కక్షపెచ్చుకున్నాడు. అర్ధరాత్రి 1:35 నిమిషాల సమయంలో తల్వార్ తో దాడికి పాల్పడ్డాడు.. మంచం లో ఇంటి బయట నిద్రిస్తున్న కుటుంబంపై తల్వార్ తో విచక్షణ రహితంగా దాడి చేశాడు. ఈ దాడిలో యువతి తల్లి బానోతు సుగుణ అక్కడికక్కడే మృతి చెందగా, తండ్రి బానోతు శ్రీనివాస్ నర్సంపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీపిక, ఆమె సోదరుడు మదన్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రేమ వ్యవహారం కుటుంబాన్ని బలి తీసుకోవడంతో గ్రామంలో విషాదం అలముకుంది. ప్రస్తుతం ఆ ఉన్మాది పరారీలో ఉన్నట్లు సమాచారం.

# సీఎం చేతుల మీదుగా 'కాటమయ్య రక్ష కిట్లపంపిణి

**టీ మీడియా జులై 14 ,హైదరాబాద్ :**





గీత కార్మికులకు 'కాటమయ్య రక్ష కిట్ల' పంపిణీ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడలో ఆధునిక టెక్నాలజీతో తయారు చేసిన సేఫ్టీ కిట్లను(కాటమయ్య రక్ష కిట్లు) లబ్ధిదారులకు అందజేశారు.హైదరాబాద్ ఐఐటీ తయారు చేసిన వీటిని బీసీ కార్పొరేషన్ ద్వారా అందించారు.చెట్లు ఎక్కుతుండగా ప్రమాదాల బారిన పడకుండా ఈ కిట్లు ఉపయోగపడనున్నాయి. లష్కర్‌గూడ తాటివనంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈత మొక్క నాటారు. గీత కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాటి వనాల పెంపును ప్రోత్సహించాలని సీఎంను గీత కార్మికులు కోరారు. ఇందు కోసం గ్రామంలో 5 ఎకరాలు కేటాయించాలన్నారు. తాటి వనాలకు వెళ్లేందుకు మోపెడ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.హయత్‌నగర్ వరకు త్వరలోనే మెట్రో రైలు రియల్ ఎస్టేట్ పెరగడం వల్ల తాటి వనాలు తగ్గుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వన మహోత్సవంలో భాగంగా తాటి చెట్ల పెంపకాన్ని పరిశీలిస్తామన్నారు. రోడ్ల పక్కన వీటిని నాటాలనే నిబంధన విధిస్తామని పేర్కొన్నారు.పేదలకు కూడా కార్పొరేట్ విద్య, వైద్యం అందాలని కాంగ్రెస్ ఆలోచించింది. అందుకే ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు తెచ్చాం. కాంగ్రెస్ చేపట్టిన శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్ వల్ల రంగారెడ్డి జిల్లా భూముల విలువ పెరిగింది. హయత్‌నగర్ వరకు త్వరలోనే మెట్రో రైలు కూడా వస్తుంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.కాటమయ్య రక్షణ కవచం పనితీరును బుర్రా వెంకటేశం.. సీఎంకు వివరించారు. కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్‌పై కాల్పులు

**-ఖండించిన అధ్యక్షుడు జో బైడెన్**

**-ఇద్దరు వ్యక్తులు మృత్యువాత**





**టీ మీడియా జులై 14 , పెన్సిల్వేనియా:** అగ్రరాజ్యం అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి అయిన డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. ట్రంప్‌నకు చెవి దగ్గర తీవ్రమైన గాయమైంది. తీవ్ర రక్తస్రావమయింది. తక్షణమే అప్రతమత్తమైన భద్రతా సిబ్బంది ట్రంప్‌ను హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. కాగా ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృత్యువాతపడ్డారు. చనిపోయినవారిలో నిందితుడు కూడా ఉండి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అనూహ్య రీతిలో జరిగిన కాల్పుల ఘటనతో ఎన్నికల ర్యాలీలో ఒక్కసారిగా అరుపులు, కేకలతో గందరగోళం నెలకొంది. బుల్లెట్ గాయాల పాలైన ట్రంప్ చెవి, ముఖంపై రక్తం కనిపించాయి. ఒక చేతితో చెవిని పట్టుకున్నారు. కాగా మాజీ అధ్యక్షుడు ట్రంప్ సురక్షితంగా ఉన్నారంటూ సీక్రెట్ సర్వీస్ 'ఎక్స్' వేదికగా నిర్ధారించింది. ఆయన బాగానే ఉన్నారని, వైద్యులు ఆయనను పరిశీలిస్తున్నారని తెలియజేశారు.

**దాడిని ఖండించిన అధ్యక్షుడు జో బైడెన్**

. ఈ ఘటనపై ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ స్పందిచారు. " పెన్సిల్వేనియాలో డొనాల్డ్ ట్రంప్ ర్యాలీలో కాల్పుల ఘటన గురించి నాకు సమాచారం అందింది. ట్రంప్ క్షేమంగా, బాగానే ఉన్నారని తెలియడం సంతోషం. ట్రంప్ కోసం, ఆయన కుటుంబం కోసం, ర్యాలీలో పాల్గొన్నవారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నాను. మరింత సమాచారం కోసం ఎదురుచూస్తున్నాం. ట్రంప్‌ను సురక్షితంగా రక్షించిన సర్వీస్‌కు అభినందనలు తెలియజేస్తున్నాను. అమెరికాలో ఇలాంటి హింసకు తావు లేదు. దేశమంతా ఒక్కటై ఈ హింసను ఖండించాలి" అని జో బైడెన్ పేర్కొన్నారు.

# జయప్రదమైన ఆర్టీసీ జూనియర్ అసిస్టెంట్ పరీక్ష అవగాహన సదస్సు

**-ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు తూములూరి**

**టీ మీడియా,జులై 14,ఖమ్మం సిటీ బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ లో జూనియర్ అసిస్టెంట్(క్లర్క్) ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షల్లో పాల్గొనే ఆర్టీసీ ఉద్యోగులు విజేతలు కావాలని రాష్ట్ర ప్రభుత్వ గ్రూప్ వన్ అధికారి,స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మాజీ రాష్ట్ర నాయకులు తూములూరి వెంకటేశ్వరరావు ఉద్బోధించారు.ఆదివారం ఉదయం ఖమ్మం లోని మంచికంటి సమావేశ మందిరంలో తెలంగాణ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటీయూ అనుబంధం)ఖమ్మం రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ పోటీ పరీక్షల అవగాహనా సదస్సులో తూములూరి వెంకటేశ్వరరావు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. బాణాల రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో తూములూరి ప్రసంగిస్తూ పరీక్ష పరీక్ష రాయబోయే అభ్యర్థులకు పలు విలువైన సూచనలు చేశారు.పరీక్ష పేపర్ ఎలా ఉంటుంది,ఏ ఏ అంశాల నుంచి ప్రశ్నలు ఇస్తారు,ఎలా రాయాలి, డ్యూటీ చేస్తూనే ఎలా సమయం కేటాయించి చదువుకోవాలి,పరీక్షలకు సంబంధించిన మూడు రకాల పుస్తకాల గురించి ఆయన విపులంగా వివరించారు.ఎంపిక చేసుకున్న పుస్తకాలు చదివితే సరిపోతుందని క్లుప్తంగా వివరించి మనోధైర్యాన్ని కల్పించారు.పరీక్ష పరీక్షార్థులు ఎవరూ అధైర్య పడవద్దని,మనోధర్యంగా ఉండాలని ఆయన సూచించారు.అనేకమంది సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు.

ఆర్టీసీలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత చదువులు చదివి రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా వెళ్లిన తూములూరి విజేతగా నిలిచారని అనడంలో అతిశయోక్తి లేదు.పోటీ పరీక్షలు రాసేవారికి రోల్ మోడల్ గా నిలిచిన తూములూరి వెంకటేశ్వరరావు ఆర్టీసీలో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల కోసం పరీక్షలు రాసేవారికి చక్కటి అవగాహన కల్పించడం అభినందనీయం అంటూ హర్షం వ్యక్తం చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రీజియన్ కమిటీ, మరియు అవగాహనా శిబిరంలో పాల్గొన్న ఉద్యోగుల అందరి తరఫున ఘనంగా కరతాలతో ధన్యవాదాలు తెలియజేశారు.జయప్రదంగా ముగిసిన ఈ సదస్సులో రీజియన్ పరిధిలోని ఏడు డిపోల నుంచి అధిక సంఖ్యలో జూనియర్ అసిస్టెంట్ పరీక్షలు రాసే ఉద్యోగులు హాజరైనారు.క్లాస్ విన్న ఉద్యోగులు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ మేము ధైర్యంగా జూనియర్ అసిస్టెంట్ పరీక్ష రాయగలం అనే ఆత్మస్థైర్యం కల్పించిన ప్రధాన వక్త టీవీరావు కు,ఈ కార్యక్రమం నిర్వహించిన స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకత్వానికి అందరూ ధన్యవాదాలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బాణాల రాంబాబు,పిట్టల సుధాకర్ జిల్లా ప్రచార కార్యదర్శి తోకల బాబు,ఖమ్మం డిపో సెక్రెటరీ రోశయ్య,సహాయ కార్యదర్శి పద్మ,ఉపాధ్యక్షులు సునీత, డిపో కోశాధికారి సరిత,నాయకులు ఎం.డి పర్వేజ్,వి.సురేష్,సుజాత ఏ.వెంకటేశ్వర్లు,గుజ్జు కృష్ణ, దయాకర్,జి.లింగయ్య, పి.రమ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హెూదా కోసం ఒత్తిడి చేయాలి

**-మాజీ మంత్రి శైలజనాథ్**

**టీ మీడియా జులై 14 ,కర్నూలు :**




రాష్ట్రానికి ప్రత్యేక హెూదా సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని ఏఐసిసి సెక్రెటరీ, మాజీ మంత్రి శైలజనాథ్ డిమాండ్ చేశారు. మన రాష్ట్ర ఎంపీలపై ఆధారపడి ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున నిధులు రాబట్టాలని కోరారు. ఆదివారం నగరంలోని స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కే బాబురావు తో కలిసి శైలజ నాథ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి పది సంవత్సరాలు అయిందనీ పది సంవత్సరాలలో చంద్రబాబు ఐదు సంవత్సరాలు, జగన్మోహన్ రెడ్డి అయిదు సంవత్సరాలు పాలించారన్నారు. ఇద్దరూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి రాజ్యాంగబద్ధంగా ఉంటామని, రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడిపేశారన్నారు. ఏపీలో అన్ని జిల్లాల అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. పరిశ్రమలు రావాలన్నా ప్రత్యేక హెూదా రావాలని రాష్ట్రానికి జీవధార ప్రత్యేక హెూదా అని గాంధీ మార్గంలో సహాయ నిరాకరణ చేసిన రాష్ట్ర అభివృద్ధిని సాధించాలన్నారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పరిగెల మురళీకృష్ణ, పిసిసి అధికార ప్రతినిధి బి చిన్న రామాంజనేయులు, జిల్లా కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ అనంతరత్నం మాదిగ, డిసిసి ఉపాధ్యక్షులు కే వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఈ లాజరస్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు యన్ సి బజారన్నలు పాల్గొన్నారు.



# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

**- 120మందికి పైగా రూ.కోటి వరకు ఎల్ఓసిల అందజేత**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**టీ మీడియా జులై 14 , కూసుమంచి:** పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల పరిధిలోని 132 మందికి రూ.32,66,500 విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. మన ప్రభుత్వం వచ్చాక .. పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. ఇంకా మెరుగైన చికిత్స కోసం పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజక వర్గాలకు చెందిన 120 మందికి పైగా అనారోగ్య బాధితులకుఎల్ వోసీల ద్వారా రూ. కోటికి పైగా ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ%శీ%లో..:లి కాంగ్రెస్ మండలాధ్యకులు కళ్లెం వెంకటరెడ్డి, బెల్లం శ్రీను, మట్టే గురవయ్య, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, కొప్పుల అశోక్, నాయకులు తమ్మినేని నవీన్, బజ్జూరి వెంకట రెడ్డి, మదాసు ఉపేందర్, హాఫీజుద్దీన్, మద్ది మల్లారెడ్డి, భుజంగ రెడ్డి, భీష్మాచారి, పెండ్ర అంజయ్య, రామిరెడ్డి, నాగేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఏరా చెల్లెమ్మా... ఎలా ఉన్నారు..?

**-మహిళా కూలీలకు పొంగులేటి ఆప్యాయ పలకరింపు**

**-ఎంవీ. పాలెం వద్ద కాన్వాయ్ ఆపి మాటా మంతి**

**టీ మీడియా జులై 14 ,ఖమ్మం రూరల్:** ఏరా చెల్లెమ్మా.. ఎలా ఉన్నారు. పైరు బాగుంది. కలుపు తీస్తున్నారా..?" అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలం ఎంవీ. పాలెం గ్రామం సమీపంలో మహిళా రైతు కూలీలతో ఇలా మాట్లాడారు. ఆరెంపులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనగంపాడు వెళుతూ.. ఇలా రోడ్డు వెంట ఓ పత్తి చేను వద్ద ఆగారు. అక్కడ పనిచేస్తున్న మహిళా కూలీలతో మాట్లాడుతూ.. సాగు ఎలా ఉంది..? సొంత భూమి నా..? కౌలుకు చేస్తున్నారా అంటూ.. ఆరా తీశారు. పిల్లలు ఏం చేస్తున్నారు.. బాగా చదివించండి.. మన ప్రభుత్వంలో అందర్నీ ఆదుకుంటాం.. అంటూ ఆప్యాయంగా భరోసా ఇచ్చారు. సాక్షాత్తూ మంత్రినే తమ వద్దకు వచ్చి ఇలా మాట్లాడటం తో.. ఆ మహిళలు ఎంతో ఆనందించారు.